సాక్షి
తూర్పుగోదావరి
ఆదివారం । 21 । జనవరి । 2024



రూ.లక్ష విరాళం


తుని రూరల్: తలుపులమ్మ అమ్మవారి అంతరాలయం, మహా మండప నిర్మాణానికి బోడపాటి శ్రీను, వాణి దంపతులు (పాలకొల్లు) రూ.లక్ష విరాళం సమర్పించారు.



వెండి శఠగోపం సమర్పణ

పిఠాపురం: పాదగయ క్షేత్రంలో వేంచేసియున్న దత్తాత్రేయ స్వామికి పూర్వపు కాకినాడ ఆర్డీఓ ఎన్వీవీ సత్యనారాయణ శనివారం 470 గ్రాముల బరువైన వెండి శఠగోపం సమర్పించారు.

డెల్టాలకు 10,450 క్యూసెక్కులు




ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి డెల్టా కాలువలకు శనివారం 10,450 క్యూసెక్కుల గోదావరి నీటిని విడుదల చేశారు. తూర్పు డెల్టాకు 3,150, మధ్య డెల్టాకు 2,300, పశ్చిమ డెల్టాకు 5,000 క్యూసెక్కుల చొప్పున వదిలారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 10.15 అడుగులుగా నమోదైంది.

చూడ పచ్చని ప్రయాణం

- ఖమ్మం – దేవరపల్లి మధ్య శరవేగంగా గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు
- రూ.2,200 కోట్లతో 162 కిలోమీటర్ల మేర నిర్మాణం
- సెప్టెంబర్ నాటికి పూర్తి
- ప్రధాన కూడలిగా అవతరించనున్న దేవరపల్లి



దేవరపల్లి వద్ద ఏర్పాటు చేస్తున్న ఔటర్ రింగ్ రోడ్డు వద్ద జరుగుతున్న ఫ్లైఓవర్ పనులు



ఖమ్మం - దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే మ్యాప్

దేవరపల్లి: మొన్నటి వరకూ సాధారణ జంక్షన్‌గా ఉన్న దేవరపల్లి ఇప్పుడు మూడు జాతీయ రహదారులకు కూడలిగా కొత్త రూపు సంతరించుకుంటోంది. ఉభయ తెలుగు రాష్ట్రాలకు తలమానికం కాబోతోంది. విశాఖపట్నం, విజయవాడ, ఖమ్మం, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు దేవరపల్లి ప్రధాన కూడలిగా అవతరించనుంది. అంతే కాదు.. ఈ హైవేల నిర్మాణంతో ఈ నగరాల మధ్య దూరం కూడా గణనీయంగా తగ్గుతోంది.

గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మిస్తున్నారిలా..

దేవరపల్లి - ఖమ్మం జిల్లా తల్లాడ మధ్య 316డి జాతీయ రహదారి కూడా ఇప్పటికే ఉంది. దీనికి అదనంగా దేవరపల్లి - ఖమ్మం మధ్య 162 కిలోమీటర్ల పొడవున మరో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దీనికి కేంద్ర ప్రభుత్వం రూ.2,200 కోట్లు మంజూరు చేసింది. గత ఏడాది ఏప్రిల్‌లో పనులు ప్రారంభించారు. ఈ హైవే పూర్తిగా పచ్చని పంట పొలాల మధ్య నుంచి వెళ్తోంది. ఎక్కడా గ్రామాలు కనిపించవు. ఈ నాలుగు వరుసల రహదారికి రాష్ట్ర ప్రభుత్వం సుమారు 1100 ఎకరాలు సేకరించింది. రైతులకు పరిహారం అందజేసింది. హైదరాబాద్‌కు చెందిన సంస్థ ఆధ్వర్యాన ఈ రోడ్డు పనులు జరుగుతున్నాయి. తెలంగాణలో ఖమ్మం నుంచి రేచర్ల వరకూ ఒక ప్యాకేజీగా.. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో మూడు ప్యాకేజీలుగా ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 72 కిలోమీటర్ల పొడవున ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం జరుగుతోంది.

ఇవీ ప్రత్యేకతలు

- దేవరపల్లి–ఖమ్మం గ్రీన్ ఫీల్డ్ హైవే పూర్తిగా పచ్చని పంట పొలాల మధ్య నుంచి వెళుతుంది. మలుపులు లేకుండా సమాంతరంగా సాగుతుంది.
- దీనికి ఇరువైపులా సర్వీసు రోడ్లు ఉండవు.
- మన రాష్ట్రానికి సంబంధించినంత వరకూ ఏలూరు జిల్లా చింతలపూడి సమీపంలోని రేచర్ల వద్ద ఈ హైవే మొదలవుతుంది. అక్కడి నుంచి టి.నర్సాపురం, వేపుగుంట, గుర్వాయగూడెం, బొర్రంపాలెం, జంగారెడ్డిగూడెం వద్ద మద్ది ఆంజనేయస్వామి ఆలయం సమీపాన ఎర్ర కాలువ మీదుగా కొయ్యలగూడెం మండలం రాజవరం, యర్రంపేట, దేవరపల్లి మండలం యాదవోలు, చిన్నాయగూడెం, గోపాలపురం మండలం వాదాలకుంట, వెదుళ్లకుంట గ్రామాల మీదుగా దేవరపల్లి వద్ద 16వ నంబర్ జాతీయ రహదారికి ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే కలుస్తుంది.
- మూడు హైవేలు కలుస్తున్న దేవరపల్లి వద్ద నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నారు.
- జంగారెడ్డిగూడెం వద్ద పుట్లగట్లగూడెం - గుర్వాయగూడెం వద్ద జంక్షన్ ఏర్పాటు చేస్తున్నారు. దీనికి అధికారులు 83 ఎకరాలు సేకరించారు.
- ఖమ్మం నుంచి దేవరపల్లి మధ్య 8 టోల్‌ప్లాజాలు, 51 మైనర్, 9 మేజర్ బ్రిడ్జిలు నిర్మిస్తున్నారు.
- ఈ హైవే నిర్మాణం వల్ల దేవరపల్లి – హైదరాబాద్ మధ్య దూరం 70 నుంచి 100 కిలోమీటర్ల వరకూ తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు.

విశాఖ – విజయవాడ మధ్య తగ్గిన దూరం

ఇప్పటికే కొవ్వూరు – గుండుగొలను మధ్య 16వ నంబర్ జాతీయ రహదారి నిర్మాణం పూర్తయ్యింది. దీని వలన విజయవాడ – విశాఖపట్నం మధ్య దూరం దాదాపు 50 కిలోమీటర్లు తగ్గింది. గతంలో ఈ రోడ్డు రాజమహేంద్రవరం, రావులపాలెం, తణుకు, తాడేపల్లిగూడెం మీదుగా సాగేది. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రాజమహేంద్రవరం – కొవ్వూరు మధ్య గోదావరిపై నాలుగు లేన్లతో సరికొత్త వంతెనలు నిర్మించారు. అనంతరం దివాన్ చెరువు నుంచి కొవ్వూరు వరకూ నాలుగు వరుసల్లో రోడ్డు నిర్మించారు. అక్కడి నుంచి గుండుగొలను వరకూ ఈ రోడ్డును విస్తరించారు. దీనిని 16వ నంబర్ జాతీయ రహదారి పరిధిలోకి తీసుకువచ్చారు. ఈ రోడ్డు నిర్మాణంతో విశాఖపట్నం, రాజమహేంద్రవరం నుంచి విజయవాడకు దూరం తగ్గడమే కాకుండా ప్రయాణ సమయం, ఇంధనం ఆదా అవుతున్నాయి.

వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన రవాణా

మూడు జాతీయ రహదారుల నిర్మాణంతో మెట్ట ప్రాంతంలో వ్యవసాయ ఉత్పత్తుల రవాణా మరింత సులభతరం కానుంది. ఈ ప్రాంతంలో ఆయిల్‌పామ్, కొబ్బరి, కోకో, మామిడి, జీడిమామిడి తదితర వాణిజ్య, కూరగాయలు, ఇతర ఉద్యాన పంటలను రైతులు సాగు చేస్తున్నారు. ఈ ఉత్పత్తులను దూర ప్రాంతాల్లోని మార్కెట్లకు తరలించడం సులభతరం కావడం వలన ఇక్కడి రైతులకు మరింత మంచి ధర లభించే అవకాశం కలుగుతుంది.

పెరిగిన భూముల ధరలు

జాతీయ రహదారుల నిర్మాణంతో ఈ ప్రాంతంలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. 2003–04లో ఇక్కడ ఎకరం భూమి రూ.40,000 నుంచి 50,000 ధర ఉండగా, ప్రస్తుతం రూ.2 కోట్లు నుంచి 3 కోట్లు పలుకుతున్నాయి. భూముల ధరలు విపరీతంగా పెరగడంతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందారు. హైవేల నిర్మాణంతో పలు పరిశ్రమల నిర్మాణం జరుగుతుంది. హైవేలకు ఆనుకుని పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారు.

మెరుగుపడిన రవాణా రంగం



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషితో జాతీయ రహదారుల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మూడు ప్రధాన జాతీయ రహదారుల నిర్మాణంతో ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయి. ఇక్కడి రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను ఇతర రాష్ట్రాలకు రవాణా చేసి, మంచి ధర పొందుతున్నారు. జాతీయ రహదారుల వల్ల ఈ ప్రాంతం దినదినాభివృద్ధి చెందుతుంది. పారిశ్రామికాభివృద్ధికి కూడా అవకాశం కలుగుతుంది.

– తలారి వెంకట్రావు, ఎమ్మెల్యే, గోపాలపురం

30 శాతం పనులు పూర్తి

ఖమ్మం – దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఇప్పటి వరకూ 30 శాతం పనులు పూర్తయ్యాయి. నిబంధనల ప్రకారం వచ్చే సెప్టెంబర్ నాటికి పనులు పూర్తి చేయాల్సి ఉంది. అయితే, అధిక వర్షాల కారణంగా గతంలో పనుల్లో జాప్యం జరిగింది. అయినప్పటికీ పనులు సకాలంలో పూర్తి చేస్తాం. పలు ప్రాంతాల్లో ప్రజలు అండర్‌పాస్‌లు అడుగుతున్నారు. వారి అభ్యర్థనలను కూడా పరిగణనలోకి తీసుకుని కేంద్ర ప్రభుత్వానికి పంపించాం.

– సురేంద్రనాథ్, పీడీ, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా

న్యూస్‌రీల్

పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు

ప్రకాశం నగర్ (రాజమహేంద్రవరం): త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తోందని, ఈ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహం ఆదేశించారు. జిల్లాలోని ఎంఈఓలు–1, 2, ఇంజినీరింగ్ అధికారులతో స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో శనివారం అత్యవసర సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. డీఈఓ మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాలన్నీ ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటాయని, ఎక్కడా ఎటువంటి లోటుపాట్లూ లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో రెయిలింగ్‌తో కూడిన ర్యాంపు విధిగా ఉండాలని స్పష్టం చేశారు. లేనిచోట్ల తక్షణమే ర్యాంపు ఏర్పాటు చేసి, తమకు నివేదిక అందజేయాలన్నారు. సమావేశంలో రాజమహేంద్రవరం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి బీఎస్ నారాయణ, ఏఈఓ గౌరీశంకర్, ప్లానింగ్ కోఆర్డినేటర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారవికి వేటూరి పురస్కారం

29న ప్రదానం



తుని: తెలుగు సినీ రచయిత, దర్శకుడు జేకే భారవిని వేటూరి పురస్కారానికి ఎంపిక చేశామని వేటూరి సాహితీ పీఠం, శ్రీప్రకాష్ ఎడ్యుకేషనల్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి కలగా రామజోగేశ్వరశర్మ శనివారం తెలిపారు. ఇప్పటి వరకూ 12 మంది సినీ, సాహితీ రంగ ప్రముఖులకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశామన్నారు. తుని చిట్టూరి మెట్రోలో ఈ నెల 29న భారవికి వేటూరి పురస్కారం ప్రదానం చేయనున్నామని శ్రీప్రకాష్ ఎడ్యుకేషనల్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు విజయ్ ప్రకాష్ తెలిపారు.

శృంగార వల్లభుని సన్నిధిలో భక్తుల రద్దీ



విశేషాలంకారంలో శృంగారవల్లభ స్వామి

పెద్దాపురం: తిరుపతి గ్రామంలో వేంచేసిన స్వయంభూ శృంగార వల్లభస్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. సుగంధభరిత పూలమాలలతో స్వామివారిని అర్చకులు విశేషంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన సుమారు 15 వేల మంది భక్తులు స్వామి వారి దర్శనానికి బారులు తీరారు. వారికి ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా ఆలయ చైర్మన్ కర్రి వెంకట జగదీశ్వరరావు, ఈఓ పులి నారాయణమూర్తి ఆధ్వర్యాన ఏర్పాట్లు చేశారు. దర్శనం, అన్నదానం, కేశఖండన టికెట్ల ద్వారా స్వామి వారికి రూ.3,06,284 ఆదాయం సమకూరిందని ఈఓ తెలిపారు. భక్తులకు ప్రసాద వితరణ, అన్నదానం చేశారు.



స్వామి వారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

అనుచిత కర్మలతో విపరీత ఫలితాలు



సామవేదం షణ్ముఖశర్మ

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): దేశకాలాలను పరిశీలించకుండా చేసే అనుచిత కర్మలు ఆశించిన ఫలితాలకు బదులు విపరీత ఫలితాలు ఇస్తాయని సమన్వయ సరస్వతి సామవేదం షణ్ముఖశర్మ అన్నారు. స్థానిక హిందూ సమాజంలో శ్రీరామాయణ ప్రవచనాన్ని 39వ రోజయిన శనివారం ఆయన కొనసాగించారు. పెద్ద విరాళం ఇచ్చారనో, నాయకుడనో ఆధునిక వేషధారణతో సూటూ బూటూ వేసుకువచ్చిన వ్యక్తితో యజ్ఞయాగాదుల్లో హవిస్సులు సమర్పిస్తే, విపరీత ఫలితాలు తప్పవని హెచ్చరించారు. 'రాముని చేతిలో భంగపడిన రావణుడు గతంలో తాను పొందిన శాపాలను గుర్తు చేసుకున్నాడు. ఇక్ష్వాకు వంశంలో పుట్టిన అనరణ్యుడితో పాటు వేదవతి, పార్వతీదేవి, నందీశ్వరుడు, రంభ, వరుణుని కుమార్తె పుంజికస్థల ఇచ్చిన శాపాలను గుర్తు చేసుకుంటూ, మహాత్ముల శాపాలు వ్యర్థం కావని ఆవేదన చెందుతాడు' అంటూ రామాయణ గాథను వివరించారు. ఈ శాపవృత్తాంతాలు ఉత్తరకాండలో కనపడతాయని, కనుక ఉత్తర కాండ అధ్యయనం చేసినప్పుడే రామకథ సమగ్ర స్వరూపం అవగతమవుతుందని సామవేదం అన్నారు. 'కుంభకర్ణుడిని అతి కష్టం మీద నిద్ర లేపిన రాక్షస వీరులు రావణుడిని కలుసుకోవలసిందిగా రాక్షస రాజు ఆజ్ఞను తెలియజేస్తారు. మన కోశాగారం ఖాళీ అయింది. రాక్షస వీరులు రాముని చేతిలో మరణించారు. ఇక నీవే నాకు దిక్కు' అంటూ రావణుడు దీనాలాపాలు మొదలు పెడతాడని చెప్పారు. 'దేశకాలాలను పరిశీలించకుండా, అనాలోచితంగా చేసిన పనులు.. సంస్కార హీనులు యజ్ఞయాగాదుల్లో ఇచ్చే హవిస్సు వంటివి. అవి విపరీత ఫలితాలను ఇవ్వక మానవు' అని రావణుడితో కుంభకర్ణుడు చెబుతాడు. రావణుడు తీవ్ర స్వరంతో మందలించగా, కుంభకర్ణుడు సంగ్రామ భూమికి తరలి వెళ్తాడు. భయభీతులైన వానరులకు విభీషణుడు ధైర్యం చెబుతాడు. 'రాముని కంట పడనంత వరకే కుంభకర్ణుడు జీవించి ఉంటాడు' అని చెప్పినా, వానరుల్లో భయం వదలదు. రాముని బాణాల వేగానికి కుంభకర్ణుని శిరస్సు లంకలో, మిగతా దేహం సముద్రంలో పడతాయని సామవేదం వివరించారు. కుంభకర్ణుని వధ విన్నాక రావణునిలో నిర్వేదం కలిగింది. 'ఇక నాకు సీతతో పని ఏమిటి? జీవితంతో పని ఏమిటి? నా సోదరుడు విభీషణుడు నా హితవు కోరి చెప్పిన మాటలను వినకపోవడమే ఈ పరిస్థితికి కారణమ'ని రావణుడు భావిస్తాడని సామవేదం తెలిపారు. కుంభకర్ణుని వధకు సంబంధించిన ఘట్టాలను సామవేదం వివరిస్తున్నప్పుడు భక్తులు పెద్ద పెట్టున 'జై శ్రీరామ్' అంటూ నినదించారు.

వై నాట్ 175 లక్ష్యంగా మార్పులు

- హోం మంత్రి తానేటి వనిత
- కొవ్వూరులో తలారి వెంకట్రావు గెలుపే లక్ష్యం
- ఆవిధంగా పని చేయాలని పార్టీ శ్రేణులకు సూచన



విలేకర్లతో మాట్లాడుతున్న మంత్రి తానేటి వనిత

కొవ్వూరు: రాష్ట్రంలోని 175 స్థానాల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వివిధ నియోజకవర్గాల్లో అభ్యర్థుల మార్పులు చేస్తున్నారని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత అన్నారు. పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. రెండో విడత ప్రభుత్వం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా సీఎం జగన్.. కొవ్వూరుకు ఎమ్మెల్యే తలారి వెంకట్రావును, గోపాలపురానికి తనను ఇన్‌చార్జులుగా నియమించారని చెప్పారు. కొవ్వూరు నియోజకవర్గంలో ఇన్నాళ్లూ తనకు తోడ్పాటు అందించిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కొవ్వూరు, గోపాలపురం నియోజకవర్గాలతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అంతిమంగా పార్టీని గెలిపించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సీఎం జగన్ నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని, సమష్టిగా పని చేసి రానున్న రోజుల్లో గోపాలపురం నుంచి తనను, కొవ్వూరు నుంచి తలారి వెంకట్రావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తనకు ఇచ్చిన మాదిరిగానే వెంకట్రావుకు కూడా అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ద్వారకా తిరుమల ఎంపీపీ వెంకన్నబాబు ఆధ్వర్యాన పలువురు నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో కొవ్వూరు తరలివచ్చి మంత్రి వనితను మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, ఉమ్మడి పశ్చిమ గోదావరి జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, మునిసిపల్ వైస్ చైర్‌పర్సన్లు మన్నె పద్మ, గంధ్రోతు అంజనీదేవి, శ్రీరామా సొసైటీ అధ్యక్షుడు అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు సుంకర సత్యనారాయణ, చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు, కాకర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ విస్తీర్ణం పెంచాలి



ఆయిల్‌పామ్ నర్సరీని పరిశీలిస్తున్న ఆహూజా, కమిషనర్ సింగ్ తదితరులు

- కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కార్యదర్శి ఆహూజా
- మునుళ్లగుంటలో నర్సరీ పరిశీలన

నల్లజర్ల: వంట నూనెల దిగుమతులు తగ్గించి, స్థానికంగానే ఉత్పత్తి చేసుకునే విధంగా రైతులు ఆయిల్‌పామ్ తోటల విస్తీర్ణాన్ని మరింత పెంచాలని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ కార్యదర్శి మనోజ్ ఆహూజా అన్నారు. నల్లజర్ల మండలం మునుళ్లగుంటలోని ఆయిల్‌పామ్ నర్సరీని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ, ఆయిల్‌పామ్ రైతుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి పరిష్కరిస్తామని చెప్పారు. వంట నూనెల దిగుమతికి కోట్లాది రూపాయల పన్నులు చెల్లించాల్సి వస్తోందన్నారు. అలా కాకుండా మన దేశంలోనే వంట నూనెలు ఉత్పత్తి చేసుకుంటే తక్కువ ధరలకే వంట నూనెలు అందించగలుతామని చెప్పారు. రైతుల సమస్యల పరిష్కారానికి వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తామని తెలిపారు. నల్లజర్ల, దేవరపల్లి, నిడదవోలు, తాడేపల్లిగూడెం మండలాలకు చెందిన రైతులు మాట్లాడుతూ, ఆయిల్‌పామ్ రాయితీలు త్వరితగతిన చెల్లించాలని, ఈ తోటలకు ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేసి, కూలీల కొరత నివారించాలని, 1:3 నిష్పత్తిలో నిధులు కేటాయించి, పంత రహదారులు అభివృద్ధి చేయాలని కోరారు. గెలల కోత కూలీలకు శిక్షణ, ప్రమాద బీమా వర్తింపజేయాలని, తద్వారా మరింత మంది ఈ వృత్తిలోకి వస్తారని, గెలల కోత సమస్య తీరుతుందని చెప్పారు. త్రీఎఫ్ ఆయిల్‌పామ్ సంస్థ ఎండీ సంజయ్ గోయెంకా, ఆశీష్ గోయెంకాలు తమ అక్షయ నర్సరీలో పెంచుతున్న నూతన వంగడాల గురించి వివరించారు. అనంతరం ఎరువుల పంపిణీ కేంద్రం, యర్నగూడెంలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని ఆహూజా తదితరులు పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమిషనర్ పీకే సింగ్, జాయింట్ సెక్రటరీ ఏకే సాహూ, జిల్లా ఉద్యానశాఖాధికారి సుజాత,ఏలూరు జిల్లా ఉద్యానశాఖాధికారి రామ్మోహనరావు, పెదవేగి ఆయిల్‌ఫామ్ పరిశోధన కేంద్రం హెడ్ కె.సురేష్, రామచంద్రుడు, మండల ఉద్యానశాఖాధికారి బబిత, కిలారి శ్రీనివాసరావు, విజయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

తూర్పు గోదావరి జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 94932 06171 కు ఫిర్యాదు చేయండి..
ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు.
అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
అనపర్తి	రూ. 595/-
రాజానగరం	రూ. 690/-
రాజమండ్రి సిటీ	రూ. 720/-
రాజమండ్రి రూరల్	రూ. 720/-

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
కొవ్వూరు	రూ. 595/-
నిడదవోలు	రూ. 630/-
గోపాలపురం	రూ. 680/-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెట్ ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ మీకు కావలసిన ఇసుక క్వాంటిటీని నేరుగా ఇసుక రీచ్ వద్ద తగినంత అమౌంట్ చెల్లించి పొందగలరు.
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 93981 89034

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

21-01-2024

క్లుప్తంగా

గుర్తు తెలియని వ్యక్తి మృతి



రాజమహేంద్రవరం సిటీ: నాగర్సోల్ నుంచి నర్సాపూర్ వెళ్లే రైలులో ప్రయాణిస్తూ గుర్తు తెలియని వ్యక్తి (55) ఖాజీపేట రైల్వే స్టేషన్లో మృతి చెందాడని రాజమహేంద్రవరం జీఆర్పీ పోలీసులు శనివారం తెలిపారు. మృతుని వద్ద బాసర నుంచి రాజమహేంద్రవరం వరకూ వెళ్లే రైల్వే జనరల్ టిక్కెట్ తప్ప ఎలాంటి ఆధారాలు లేవని అన్నారు. మృతి చెందిన వ్యక్తి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన వాసి కావొచ్చని, వివరాలు తెలిసిన వారు ఖాజీపేట జీఆర్పీ పోలీసులు 98661 67291, 94406 04320కు సమాచారం ఇవ్వాలని వివరించారు.

పురుగు మందు తాగి..

కిర్లంపూడి: పురుగు మందు తాగి ఓ వ్యక్తి మృతి చెందినట్లు కిర్లంపూడి పోలీస్ స్టేషన్ ఏఎస్సై బీఎస్వీఎన్ కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. గెద్దనాపల్లి గ్రామానికి చెందిన గుడ రమేష్ (38) జగపతినగరంలోని ప్రగతి ప్రైవేట్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వస్తూ గెద్దనాపల్లి మార్గం మధ్యలో పొలాల వద్ద పురుగు మందు తాగాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు, కుటుంబ సభ్యులు ప్రత్తిపాడులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించారు. మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ ట్రస్ట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. తండ్రి గుడ అప్పలరాజు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వివరించారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

పెద్దాపురం: పెద్దాపురం జవహర్ నవోదయలో 2024–25 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతిలో ప్రవేశానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో శనివారం నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా జరిగిందని విద్యాలయ ప్రిన్సిపాల్ ఆర్.కమలం తెలిపారు. విద్యాలయలో ఖాళీ సీట్లకు సుమారు 37 పరీక్ష కేంద్రాల్లో 8,506 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోగా, 6,362 మంది హాజరయ్యారని వివరించారు. ఆయా పరీక్ష కేంద్రాలను మండల విద్యాశాఖాధికారి శర్మ చౌదరి, ప్రిన్సిపాల్ కమలం పరిశీలించారు.

RANGARAYA MEDICAL COLLEGE, KAKINADA
EMPLOYMENT NOTIFICATION
Applications are invited from eligible candidates for certain posts under the control of DME, A.P., Vijayawada to work in Rangaraya Medical College, Kakinada, Government College of Nursing, Kakinada and Government General Hospital, Kakinada on contract / outsourcing basis. For Further details Visit : eastgodavari.nic.in. and rmckakinada.com
Sd/- Principal / Addl., Director

బ్యాట్ పట్టి.. కూత పెట్టి

- 'నన్నయ'లో ఏపీ ఈపీ డీసీఎల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యుత్తు ఉద్యోగులు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న 'నన్నయ' వీసీ ఆచార్య పద్మరాజు

రాజానగరం/ రాజమహేంద్రవరం సిటీ: ఉద్యోగ బాధ్యతల్లో బిజీగా గడిపే వారంతా ఒక్కసారిగా బ్యాట్ పట్టారు.. కబడ్డీ కబడ్డీ అంటూ కూత పెట్టారు.. క్యారం బోర్డుపై ఎత్తుకు పైఎత్తులు వేశారు.. వాలీబాల్ ఆటలో చెలరేగిపోయారు.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీ ఈపీడీసీఎల్ 9వ ఇంటర్ డివిజన్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో విద్యుత్తు ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దీనికి రాజానగరం మండలం వెలుగుబందలోని ఆదికవి నన్నయ యూనివర్సిటీ క్రీడా మైదానం వేదికైంది. శనివారం ఈ స్పోర్ట్స్ మీట్‌ను యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజు ప్రారంభించారు. తొలుత కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం



కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

పని ఒత్తిడికి గురయ్యే విద్యుత్ శాఖ ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. క్రీడలతో శరీరక దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసం పొందవచ్చన్నారు. అంతేకాకుండా పని ఒత్తిడి నుంచి ఉపశమనం పొందడానికి తోడ్పడతాయన్నారు. ఏపీఈపీడీసీఎల్ రాజమహేంద్రవరం సూపరింటెండింగ్ ఇంజినీర్ టీవీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ రెండు రోజులపాటు వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, క్యారం బోర్డ్, చెస్ వంటి పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీల్లో రాజమహేంద్రవరం అర్బన్, రూరల్ డివిజన్లు, రంపచోడవరం, రామచంద్రపురం, అమలాపురం, కాకినాడ, పెద్దాపురం, జగ్గంపేట డివిజన్లు, రాజమహేంద్రవరం సర్కిల్ ఆఫీస్ ఎంఆర్టీ డివిజన్లకు చెందిన ఉద్యోగులు పాల్గొంటున్నారన్నారు. షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను రాజమహేంద్రవరం గెయిల్ ఆఫీస్ సమీపంలోని బ్యాడ్మింటన్ కోర్టులో, క్రికెట్ పోటీలను కాకినాడ సమీపంలోని రామేశ్వరంలో నిర్వహిస్తున్నామన్నారు. మహిళలకు క్రీడా పోటీలు 22న రాజమహేంద్రవరం ఎస్ఈ కార్యాలయంలో నిర్వహిస్తామన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని వివరించారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం విద్యుత్తు శాఖ ఈఈ నక్కపల్లి శామ్యూల్, రూరల్ ఈఈ దాట్ల శ్రీధర్‌వర్మ, ఎస్ఏఓ. కె.ఆదినారాయణమూర్తి, విద్యుత్ శాఖ సబ్ డివిజన్ల అధికారులు, యూనివర్సిటీ పీఈటీలు పాల్గొన్నారు.

'సలాది కృష్ణ'కు అంతర్జాతీయ అవార్డులు



సలాది కృష్ణ, ఫొటోగ్రాఫర్

ప్రత్తిపాడు: ప్రత్తిపాడుకు చెందిన ఫొటోగ్రాఫర్ సలాది కృష్ణకు అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఫొటోగ్రఫీ ప్రదర్శనల్లో మూడు అవార్డులు, ఆరు మెరిట్ సర్టిఫికెట్లు లభించాయి. ఈ మేరకు ఆయా నిర్వాహకుల నుంచి అవార్డులు, ప్రశంసాపత్రాలు అందాయి. 2023 అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో ఇండియా ఇంటర్నేషనల్ ఫొటోగ్రఫిక్ కౌన్సిల్ (ఐఐపీసీ) న్యూఢిల్లీ, బెంగళూరు, ఇండోర్‌లలో నేషనల్ డిజిటల్ సర్క్యూట్ నిర్వహించిన అంతర్జాతీయ ప్రదర్శనల్లో కలర్ ఛాయా చిత్ర (పీఐడీ కలర్) విభాగంలో కృష్ణ ఫొటో 'స్పీడ్ డ్యాన్స్'కు అవార్డులు లభించాయి. వీటితో పాటు న్యూఢిల్లీ ఛాయా చిత్ర ప్రదర్శనలో కలర్స్ విభాగంలో 'జ్యూయెల్ బగ్స్'కు, బెంగళూరులో 'డైలీ వాష్'కు, గౌహతిలో 'బ్యూటీ ఆఫ్ హెయిర్', 'స్పీడ్ డ్యాన్స్'కు, విజయవాడ ఫొటో ప్రదర్శనలో 'బ్రిక్ మేకింగ్'లకు వెరసి ఆరు చిత్రాలకు మెరిట్ సర్టిఫికెట్లు అందుకున్నారు. 2016 నుంచి అంతర్జాతీయ స్థాయి ఛాయా చిత్ర ప్రదర్శల్లో ఆయనకు అవార్డులు,



అవార్డులు పొందిన 'స్పీడ్ డ్యాన్స్' ఫొటో

ప్రశంసలు వస్తూనే ఉన్నాయి. కాకినాడకు చెందిన తుమ్మలపల్లి వీరభద్రరావు ప్రోత్సాహంతోనే అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఫొటోలు పంపిస్తున్నట్లు కృష్ణ చెప్పారు. ఆయన్ని శనివారం ప్రత్తిపాడు నియోజకవర్గ ఫొటోగ్రాఫర్ల సంఘ నాయకులు చిక్కాల సురేష్, నామన భాస్కర్, చవల శ్రీను, కొమ్ముల ఆనంద్, ఎస్ఎంఎస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పడాల శ్రీనివాసరెడ్డి, జి.సత్యానందం, భేరి రాంబాబు తదితరులు అభినందించారు.


ఆఫ్‌లైన్‌లో ఆర్జిత సేవ టిక్కెట్ల విక్రయాలు

ద్వారకాతిరుమల: స్థానిక శ్రీవారి క్షేత్రంలో ఆఫ్‌లైన్‌లో స్వామివారి నిత్య ఆర్జిత కల్యాణం, అష్టోత్తర సేవా టిక్కెట్ల విక్రయాలను ఆలయ అధికారులు శనివారం ప్రారంభించారు. ఆలయంలో ఇటీవల అన్ని సేవలతో పాటు నిత్యార్జిత కల్యాణం, అష్టోత్తర సేవా టికెట్ల విక్రయాలను ఆన్‌లైన్‌కు పరిమితం చేశారు. నిత్య కల్యాణ మండపం వద్ద భక్తులు ఆన్‌లైన్ ద్వారా టికెట్లు పొందేందుకు కియోస్క్ మెషీన్లు ఏర్పాటు చేశారు. ఈ సేవలను పొందే వారిలో కొందరికి కంప్యూటర్, ఫోన్ పే, గూగుల్ పే వంటి వాటి వినియోగం తెలియక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీనిని గమనించిన ఆలయ అధికారులు ఆఫ్‌లైన్ సేవలను కూడా భక్తులకు అందుబాటులోకి తెచ్చారు. అలాగే ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్లు ఏ విధంగా పొందాలి, ఎలా రిజర్వేషన్ చేసుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించేలా నిత్య కల్యాణ మండపం వద్ద బోర్డులను ఏర్పాటు చేశారు.



భక్తుడికి నిత్య ఆర్జిత కల్యాణం టిక్కెట్ అందిస్తున్న ఆలయ సూపరింటెండెంట్ రమణరాజు

ఎంతో'టీ'... కళా కౌశలం



'టీ'ని ఉపయోగించి సత్యానందం గీసిన శ్రీరాముని చిత్రం





పెన్సిల్ ముల్లుపై లాజర్ చెక్కిన శ్రీరాముని రూపం

అనపర్తి: అయోధ్యలోని రామ మందిర నిర్మాణం ఓ మహాద్భుతం.. అక్కడ 22న విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ జరుగుతుండటం హిందువులకు ఎంతో ఆనందదాయకం. అలాంటి ఘట్టాన్ని స్మరిస్తూ, రామ భక్తులకు శుభాకాంక్షలు తెలుపుతూ వేసిన చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి. రామవరం జెడ్పీ ఉన్నత పాఠశాల డ్రాయింగ్ టీచర్ మందపల్లి సత్యానందం రాముని చిత్రాన్ని విభిన్నంగా చిత్రీకరించారు. ఏ విధమైన కలర్స్ వినియోగించకుండా కేవలం మనం నిత్యం తాగే 'టీ'ని ఉపయోగించి రాముని చిత్రాన్ని, రామాయణంలోని ముఖ్య ఘట్టాలను చిత్రీకరించి అందరిచే శభాష్ అనిపించుకుంటున్నారు. అలాగే సత్యానందం నిర్వహిస్తున్న శ్రీసత్య డ్రాయింగ్ అకాడమీలో డీఎఫ్ఏ కోర్సు చేస్తున్న విద్యార్థి కె.లాజర్ పెన్సిల్ ముల్లుపై శ్రీరాముని రూపాన్ని చెక్కి ఆకట్టుకున్నారు.

దేశం మెచ్చే క్రీడాకారులుగా ఎదగాలి

- కలెక్టర్ కృతికా శుక్లా
- అండర్–19 జాతీయ లాన్ టెన్నిస్ పోటీలు ప్రారంభం

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ సిటీ): అవకాశాలను అందిపుచ్చుకుని దేశం మెచ్చే క్రీడాకారులుగా ఎదగాలని కలెక్టర్ కృతికా శుక్లా పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా శాఖ సహకారంతో జిల్లా విద్యా శాఖ, పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యాన 67వ జాతీయ స్థాయి అండర్–19 పురుషుల లాన్ టెన్నిస్ పోటీలు కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో శనివారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. దీనికి రాష్ట్ర పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి భానుమూర్తి రాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కౌడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, కలెక్టర్ కృతికా శుక్లా, ఏఎస్పీ సత్యనారాయణ, కాకినాడ ఆర్జేడీ నాగమణి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయన్నారు. క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో రాణించి తమ రాష్ట్రాలకు మంచి పేరు తేవాలని అన్నారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ క్రీడలతో స్నేహ బంధాలు బలపడతాయన్నారు. క్రీడా స్ఫూర్తితో అంతా రాణించాలన్నారు. పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి భానుమూర్తి రాజు మాట్లాడుతూ శనివారం నుంచి 24 వరకూ జరిగే పోటీల్లో 23 రాష్ట్రాల నుంచి 119 మంది క్రీడాకారులు, 46 మంది క్రీడాధికారులు, 100 మంది లోకల్ అఫీషియల్స్ పాల్గొంటున్నారని తెలిపారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాతీయ పతాకాన్ని కలెక్టర్, పాఠశాల క్రీడా సమాఖ్య పతాకాన్ని కర్రి



టెన్నిస్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కౌడా చైర్‌పర్సన్ చంద్రకళాదీప్తి, కలెక్టర్ కృతికా శుక్లా

పద్మశ్రీ, జిల్లా ఎస్‌జీఎఫ్ఐ పతాకాన్ని కౌడా చైర్‌పర్సన్ చంద్రకళాదీప్తి ఆవిష్కరించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారుల కవాతును వారు తిలకించారు. క్రీడా జ్యోతిని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ వెలిగించారు. 77 ఏళ్ల వయసులో అంతర్జాతీయ టెన్నిస్ పోటీలకు హాజరవుతున్న పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు, ఢిల్లీలో జరిగిన జాతీయ సదస్సులో పాల్గొన్నందుకు ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ఏఎస్పీ సత్యనారాయణలను పాఠశాల క్రీడా సమాఖ్య తరఫున కలెక్టర్ దుశ్శాలువాతో సత్కరించారు. కలెక్టర్ కృతికా శుక్లాను భానుమూర్తిరాజు, ఆర్జేడీ నాగమణి, పోటీల నిర్వహణ కార్యదర్శి ప్రసాద్, డీఎస్‌డీఓ బి.శ్రీనివాస్ కుమార్‌లు సన్మానించారు. మున్సిపల్, జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, కోలాటం ఆకట్టుకున్నాయి. గుడిమెల్లంక విద్యార్థుల విన్యాసాలు ఆహూతులను అలరించాయి. టోర్నమెంట్ జాతీయ పరిశీలకులు తెలంగాణ నుంచి రామిరెడ్డి, ఒలింపిక్ సంఘ చీఫ్ ప్యాట్రన్ కర్రి భామిరెడ్డి, ఉప విద్యాశాఖ అధికారులు డానియేల్ రాజు, సుభద్ర, అరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధి సుధాకర్, ఎంఈఓలు వాణికుమారి, రవి, గణేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

TUTUIONS
■ ఇంటర్, డిప్లొమా, బి.టెక్, Maths, ఆల్ సబ్జెక్ట్స్ ట్యూషన్స్ (100% పాస్ స్పెషల్ బ్యాచ్) E-CET, EAMCET, NEET, JEEE, స్పోకెన్ ఇంగ్లీష్, బి.టెక్ అకాడమి, రాజమండ్రి ✆ : 92472 46181 [R-221]

ONE SITTING
■ One Sitting, 10th, Inter, Degree, B.Tech. (All Groups), Diploma, ITI. భీమవరం. కాంటాక్ట్. 96669 63197, 96425 75794 [R-1151342]
■ One Sitting, 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc, MBA, BBA, BCA, B.Tech, Diploma, Agriculture, Pharmacy, Nursing (for dropouts / backlogs) from UGC recognised universities. Exams in February / March. Cont : 73383 76874 [R-306]

Real Estate

FOR SALE
■ డో.నెం.26-1-36/1,కంబాలచెరువు సెంటర్ వద్ద జక్కంపూడి బొమ్మ ఎదురుగా గల షాప్ బిల్డింగ్ అమ్మబడును. మన్యం పద్మావతి ✆ : 91009 44355, 93903 87997 [R-6557]

GODOWN FOR SALE
■ కాకినాడలో 30 సెంట్లు (1457 చ॥గ॥)లో 8000 చ॥ అ॥ మొత్తం లేదా విడిగా (4x365 చ॥గ॥లు) నెలకు 1,00,000 (లక్ష) పైగా అద్దెలు వచ్చే గొడౌన్ అమ్మకమునకు కలదు. ✆ : 99493 43008 [R-221]

COMMERCIAL FOR SALE
■ Very Good Commercial Show Room Land NH-16 Facing 4.06 Aceras Beside COCO Farms Gollaprolu E.G. Dist. Ph : 98481 94304 [V-903]

పొలం అమ్మకం
■ 24ఎ॥ పొలం అమ్మకం 14ఎ॥ కొబ్బరితోట, 5ఎ॥ నిమ్మతోట 5ఎ॥పామాయిల్ తోట డ్రిప్‌పైపు లైన్లు 3బోర్లతో కలిపి అమ్మకం. అవ్వపాడు ఇండస్ట్రీయల్ ఏరియా సంప్ర॥77309 98535. [P-779359]

FLAT FOR SALE
■ Ready to Occupy 3 BHK flat for sale, besides D.Mart, Turangi, Kakinada. Contract No.: 98484 72820, 98483 05299 [R-213]

HOUSE FOR SALE
■ కాకినాడ ఇంద్రపాలెం, తారకరామా నగర్‌లో డో.నెం. 2-208/1, వెస్ట్ ఫేసింగ్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ 121.20 గజాల్లో 2 బెడ్ రూమ్ ఇండిపెండెంట్ హౌస్ అమ్మబడును. Negotiable. ✆ : 90005 25606 [R-2065]
■ కాకినాడ రూరల్ భవాని నగర్, రాయుడు పాలెంలో 146 చ॥గ॥ల్లో నిర్మించిన 2BHK ఈస్ట్ ఫేసింగ్ ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ : 95159 71078 [R-2060]
■ రాజమండ్రి, బొమ్మూరులో మెయిన్‌రోడ్‌కు అనుకుని /చేర్చి ఉన్న 150 చ॥ గ॥ స్థలంలో నూతనంగా / కొత్తగా నిర్మించిన జి+1, 2 షాపులున్న కమర్షియల్ బిల్డింగ్ అమ్మకంనకు కలదు. ✆ : 62810 41205 [R-2061]

LAND FOR SALE
■ కాజులూరు మండలం, తనుకువాడ గ్రామంలో రోడ్డుకు చేర్చి 2 ఎకరాలు పంట పొలం అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9701379170 [G-8172]
■ ఊటీలో అగ్రికల్చర్ ల్యాండ్స్ కొనండి మరియు ప్రతి సంవత్సరం ఎకరానికి 10 లక్షలు, టాక్స్ లేని లీజు ఆదాయం పొందండి. www.ootylands.com ఫోన్: 9944131155 [HA-14062]

SITE FOR SALE
■ రాజమండ్రి లాలాచెరువు హౌసింగ్ బోర్డు కాలనీలో వినాయకుడిగుడి దగ్గర MIG లో, 266 చ.గ. S/F స్థలం అమ్మబడును. కాంటాక్ట్ ✆ : 99510 20883 (నో బ్రోకర్స్) [R-1184310]
■ కడియం సినిమా థియేటర్ దగ్గరలో మెయిన్ రోడ్‌ను ఆనుకొని ఉన్న రోడ్ కార్నర్ బిట్ 30 సెంట్లు స్థలం అమ్మబడును. ✆ : 93907 72119 [R-1151343]
■ రాజమండ్రి కోలమూరు పంచాయితీ పరిధిలో HCDC Layout నందు E/S Facing గల 245 గజములు స్థలము అమ్మకము. ✆ : 99853 34527 [R-1184311]

■ కాకినాడ, భానుగుడి, 80 అ॥లు మిలటరీ రోడ్డులో దక్షిణం, స్మార్ట్‌సిటీ 80 అ॥లు రోడ్డులో E/F కమర్షియల్ స్థలములు కొండయ్యపాలెం ఫ్లైఓవర్ 4 రోడ్ల జంక్షన్‌లో కలవు. P.A. స్వామి ✆ : 98481 07949 [R-173]
■ కాకినాడ, చీడిగ, గుడాలవారి రోడ్‌లో 164 చ॥గజాలు (28x53) ఈస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. ఫోన్: 94937 07906 [V-2335]
■ రాజమండ్రి కోలమూరు AP పేపర్ మిల్లు లే అవుట్‌లోని 240 చ॥గ॥ W/F 36x60 కొలతలు గల స్థలం అమ్మబడును. చ॥గ॥ రూ.8,500/-. ఫోన్: 94411 08677 [V- 2362]

PLOT FOR SALE
■ RJY ఆటోనగర్ ఎంట్రన్స్ రోడ్‌కి 3వ బిట్టు, హైవేకు 3వ బిట్టు విజయనగర్ కాలనీ N/F 234 చ॥గ రోడ్ 33 చ॥గ॥ రూ 15వేలు, తక్షణం రెసి & కమర్షియల్ నిర్మాణమునకు, క్లియర్ సేల్‌డీడ్. ✆ : 98483 25686 [R-317]
■ అమలాపురం చల్లపల్లి రూటులో జమిందారి తూము మెయిన్‌రోడ్ ప్రక్కన ఉన్న అత్యంత విలువైన 28 సెంట్లు స్థలం అమ్మబడును. సంప్ర : ✆ : 98481 99780 [R-6532]
■ మన రాజమండ్రి నరేంద్రపురంలో ఎయిర్‌పోర్ట్ రోడ్డు చేర్చి, 30 అడుగుల రోడ్డులతో, కరెంటు వాటర్ సదుపాయంతో 100 గజాలు 6 లక్షలు మాత్రమే. 25 లక్షలకే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ✆ : 99853 52579 [R-4681]
■ రాజమండ్రి సమీపంలో పుణ్యక్షేత్రం దగ్గర జైన్ సిటీలో 185 గజాలు పార్క్ ఎదురుగా DTCP అప్రూవల్ 63వ నెంబర్ కార్నర్ బిట్ అమ్మకంనకు కలదు. ఫోన్ : 98481 04819 [V-2337]
■ యానాం బైపాస్ దగ్గరలో డా॥ Y.S. రాజశేఖర్‌రెడ్డి గారి విగ్రహం దగ్గర చైతన్య టెక్నో స్కూలు ప్రక్కన (20x60) 133 గజాల కమర్షియల్ సైట్ అమ్మకానికి కలదు. ఫోన్: 98665 89126 [V- 2345]

TO-LET
■ మోరంపూడి రోడ్ దుర్గమ్మ గుడివద్ద డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, ఫుల్లీ ఫర్నిషెడ్, ఫర్నిచర్‌తో అద్దెకు కలదు. కావలసినవారు కటారి అశోక్‌బాబు, గారిని ✆ : 91600 11143 నందు సంప్రదించండి. [R-6556]

Services
■ వ్యవసాయ భూములకు, రైతులకు, ఇండస్ట్రీలకు, వ్యాపారస్తులకు, పర్సనల్స్‌కు, తక్కువ వడ్డీకి సహాయం చేయబడును సంప్రదించండి: 7997441253. [H-801570]
■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-6555]

FOR SALE
■ కాయిన్స్, నోట్లు సేకరించే వారికి 200 దేశాల ఫారిన్ కరెన్సీనోట్లు, కాయిన్సు అమ్మకమునకు కలవు. కావలసినవారు సంప్రదించండి :✆ : 98486 03079 [R-1171287]

BUSINESS OFFER



■ ద్వారకాఎంటర్‌ప్రైజెస్‌॥పేపర్‌ప్లేట్స్ & LEDమిషన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 9310515624, 8800496710 [G-1427]

■ 18-28 సం॥ల యువతి యువకులకుRS 49 K స్వల్ప పెట్టుబడి లోకల్‌ఫ్రాంచైజీతో పర్మినెంట్‌బిజినెస్ ఆదాయం. మల్టీ సర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్@15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603 [HA-2583]

ASTROLOGY
■ ICAS ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ వారిచే జ్యోతిష్యంలో డిప్లొమా కోర్సులు క్లాసులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. Cont : (1) గీతా విద్యాలయం, అమలాపురం, 94928 13554. (2) సరస్వతి ఘాట్, గోదావరి గట్టు, రాజమండ్రి సెల్ : 99666 66659 – J. శ్రీనివాస్, www.icasindia.org [V- 7526]

MARRIAGE BUREAU



■HAPPY మ్యారేజెస్ - RJY - కాపు వరులకు సంప్రదాయ వధువులు కావలెను. కాపు, విశ్వబ్రాహ్మణ, బ్రాహ్మణ, పద్మశాలి, వైశ్య, రెడ్డి, రాజుల సంబంధాలకై సంప్ర॥ ✆ : 93473 96153 [R-307]

TOURS & TRAVELS



■చార్‌ధామ్ రైలు యాత్ర 12.6.24 తేది. 16 రోజులు. టికెట్.32000/-. రామేశ్వరం బస్సు యాత్ర. 6.2.24 తేది. 5రోజులు. టికెట్: 8000/-. కె.వాసు, నెల్లూరు. 94913 40504. [NA-23044]

Wanted
■ ప్రముఖ క్రిస్టియన్ సంస్థలో ఆఫీస్ వర్క్ చేయుటకు స్త్రీ అభ్యర్థులు కావలెను. Q. డిగ్రీ/పి.జి, fluent English & Computers. Internet Tally మంచి జీతం. అడ్రస్ : హౌస్ నెం.107 మున్సిపల్ కాలనీ, రాజమండ్రి. ✆ : 89195 49175 [R-6560]
■ రాజమండ్రి AVA Road, Xerox Shop లో తెలుగు, ఇంగ్లీషు Online, Computer Skills, అనుభవం ఉన్న DTP ఆపరేటర్ (Male) కావలయును. Contact : ✆ : 99481 37345 [R-4682]
■ రావులపాలెం శ్రీ మహాలక్ష్మీ మోటార్స్ హీరో షోరూమ్ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్, హెల్పర్‌లు, మెకానిక్‌లు కావలెను. ✆ : 98493 11133, 90000 60082 పరిసర ప్రాంత ప్రజలకు ప్రాధాన్యత. [R-1151552]
■ మండపేటలో సెక్యూరిటీ గార్డ్స్, సూపర్ వైజర్స్‌గా పనిచేయుటకు 50 సం॥లలోపు వారు కావలెను. చదువు + లోకల్‌గా ఉన్నవారికి ప్రాధాన్యత. ✆ : 88865 99741, 74169 88741 [R-219]
■ కాకినాడలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో M/F 1) వంటవారు (చెఫ్) 2) టిఫిన్ మాస్టారు, హెల్పర్/పార్శిల్ బాయ్ 3) జ్యూస్‌లు చేయుటకు 4) గుమస్తాలు కావలెను. ✆ : 99493 43008 [R-220]
■ రాజానగరం మైథిలి రివర్‌వ్యాలి పబ్లిక్ స్కూల్‌నకు ప్రిన్సిపల్, అడ్మినిస్ట్రేషన్ స్టాఫ్, కంప్యూటర్ ఆపరేటర్స్, వాచ్‌మెన్, డ్రైవర్స్ కావలెను. రాజమండ్రి. ✆ : 98481 88059 [R-6558]
■ రాజమండ్రి ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు పర్మినెంట్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్స్ స్త్రీ/పురుషులు కావలెను. సంప్ర: ✆ : 91777 21888, 98856 95666 [R-6544]
■ సెక్యూరిటీ సూపర్‌వైజర్ కావలెను. జీతం : రూ.15,000/-. సంప్ర॥ శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్‌స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. సెల్ : 94909 98888 [R-171]
■ Govt. Reg. సంస్థ నందు పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 26 సం॥లోపు యువతి, యువకులు కావలెను. జీతం : 15,000/- నుండి 30,000/- వరకు. ఫోన్ : 89785 63488, 99122 83957 [V- 6370]
■ SBCO. కంపెనీలో, E.G.Dలో పనిచేయుటకు 50 మంది స్త్రీ/పు కావలెను. అ॥ 10th, Inter, Degree, Depolama P/F, కావలెను. శిక్షణకాలంలో, 9000 తరువాత, 25000/- సంపాదించుకొనే సువర్ణ అవకాశం, 9901995798 [W-7272]
■మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1233754]
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1167505]
■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (tow-erac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోస్ట్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1255218]
■ సత్యం హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp.స్త్రీ/పురుషులు/నర్సులు కావలెను. జీతం:18000/- నుండి 24000/-వరకు ఇవ్వబడును. HYD లో. 6302532832 / 8019117633. [HA-1106]
■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ. 18 K. ఫోన్: 9640258899 / 9640468899. [H-787876]
■ హైదరాబాద్‌లో ఇంటి పని, వంట పని & రెస్టారెంట్ చెఫ్, హెల్పర్, హౌస్‌కీపర్ స్త్రీ/పురుషులు కావలెను. భోజనం, రూం ఫ్రీ. జీతం 15-30 వేలు. ఫోన్: 9391414040 [HA-14957]
■ ఈశ్వర్ హోంకేర్ సర్వీస్ Hyd, 24గం॥లు వృద్ధులు, పేషెంట్లు, పిల్లలను చూసుకొనుటకు, ఇంటి/వంట పనికి స్త్రీ/పు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం + జీ.16,000/- ఫోన్: 8977641099/ 8985115277 [H-787777]
■ పైడా కాలేజీలో పనిచేయుటకు Tele-Callers, Computer Operators కావలెను. జీతం: 10,000/- – 15,000/- ఫోన్: 7382456539 [HA-8419]
■ రామకృష్ణ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. ✆ 6301053500, 92814 52828 [B-1255426]
■ విజయవాడలో ఇంటివద్దనే వుండి పేషెంట్‌లను /పెద్దవారిని చూసుకొనుటకు అనుభవం వున్న M/F కేర్ టేకర్స్ / నర్సులు కావలెను. రూమ్+భోజనం + మంచి జీతం ✆ 91608 35559, 78158 35561 [B-623]
■ Wanted Health Insurance Sales Executives in East & West with 1 year. Experience & Degree. Salary : 20,000 to 25,000 + Incentive ✆ : 988 515 9888 [R-159]
■ బాలాజీ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ:జీ: 15-21 వేలు, ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 63010 53690, 92814 52843 [B-1239062]
■ నిడదవోలు హృదయాలయం ఆశ్రమ ప్రత్యేక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు జీతం కు పనిచేయుటకు వంట వాళ్ళు, వార్డెన్, ఆయాలు, డ్రైవర్, స్వీపర్ రెసిడెన్షియల్‌గా పనిచేయుటకు కావలెను. సంప్ర॥93912 05369, 94409 42148. [P-2575]
■ బెంగుళూరు దగ్గరలో ఉన్న రాయల్ విద్యా సంస్థలలో పనిచేయుటకు క్రింది టీచర్స్, లెక్చరర్స్ కావలెను. 1) LKG to 10th(CBSE, ICSE) అన్ని సబ్జెక్టులకు, 2)లెక్చరర్స్, 11th & 12th క్లాసులకు గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయోలజీ, ఇంగ్లీషు మరియు కామర్స్ లెక్చరర్స్ కావలెను. ఇంటర్వ్యూ: 26-01-2024, టైమ్:10am–5pm, వెన్యూ: గోదావరి కోచింగ్ సెంటర్, కోటిపల్లి బస్టాండ్‌దగ్గర, రాజమండ్రి. సంప్ర॥ 7259923456, 9008169699, 8919835884 [G-1217]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్
నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra
రీజనల్ సెంటర్లు – రాజమండ్రి - 9010224454, 9951602906, 9010120345, 9705754205
కాకినాడ - 90101 11140, 90109 67896, పిఠాపురం - 99516 02838,
తుని - 90109 67896, జగ్గంపేట - 99482 85589 యానాం - 90101 11140,
అమలాపురం-9705347414, 9705346456, 9848648081, 9010299082,
మండపేట : సెల్ : 99516 02941, 08855-233559,
రామచంద్రపురం : సెల్ : 99516 02936
సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం. ఫోన్స్: 0883-2483010